రుణమాఫీ రైతు చేతికి అందాలి

- బ్యాంకర్లకు కలెక్టర్ సంతోష్ ఆదేశాలు

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 : రైతులకు మంచి జరగాలని, రుణమాఫీ రైతు చేతికి అందాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లో రుణమాఫీ పథకంపై బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పంట రుణమాఫీ పథకం అర్హులైన రైతులందరికీ అందే విధంగా చూడాలని బ్యాంకు అధికారులకు సూచించారు. అంతకుముందు పంట రుణమాఫీ పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ఆధార్ నెంబర్ మిస్ మ్యాచ్ కావడం, టెక్నికల్ ఇష్యూస్, అడ్రస్‌లో మార్పిడి, డీబీటీ ఫెయిల్యూర్, అకౌంట్ నెంబర్స్ తప్పుగా ఉండడం లాంటి కారణాల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని బ్యాంక్ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రుణమాఫీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రుణమాఫీ కోసం బ్యాంకులకు వచ్చే రైతులతో స్నేహపూర్వకంగా మాట్లాడాలన్నారు. ఈ వారంలో జిల్లా మంత్రి బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తారన్నారు. ఎంత మంది రైతులకు రుణాలు రెన్యూవల్ చేశారో పూర్తి వివరాలతో బ్యాంక్ అధికారులు హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, ఎల్‌డీఎం శ్రీనివాస్, జిల్లాలోని బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ఉప్పునుంతల : సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

ఉప్పునుంతల, ఆగస్టు 16 : మండలంలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన మద్దెల బండ లింగమయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మెరుగైన వైద్యం కోసం సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. కాగా ప్రభుత్వం మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చెక్కును బాధితుడికి అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనంతారెడ్డి, నర్సింహారావు, శ్రీను, మల్లయ్య, బాలలక్ష్మయ్య, రేణయ్య, అశోక్ పాల్గొన్నారు.

బల్మూరులో..

బల్మూరు, ఆగస్టు 16 : మండలంలోని కొండారెడ్డిపల్లికి చెందిన ఉదయ్‌కుమార్ తండ్రి మల్లయ్యకు శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రాధాకృష్ణ, వెంకటయ్య, నిరంజన్, విష్ణు, శ్రీను ఉన్నారు.

పెద్దకొత్తపల్లిలో..

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 16 : మండలంలోని చిన్నకార్పాముల, కల్వకోలు గ్రామాలకు చెందిన శ్రీశైలం, నర్సింహా ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందారు. ఆరోగ్య పరీక్షల కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎం సహాయనిధి నుంచి బాధిత కుటుంబాలకు సహాయం అందజేశారు. ఈ మేరకు శుక్రవారం బాధితుకుల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో బాధితులు ఉన్నారు.

'సేవలను కొనసాగించాలి'

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూరెడ్డి రఘువర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

కొల్లాపూర్, ఆగస్టు 16 : బీఆర్ఎస్ నేత దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పేదలకు పండ్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అనుచరుడిగా ఉంటూ నియోజకవర్గంతోపాటు, కోడేరు మండలంలో పార్టీలకతీతంగా సేవ చే స్తున్న రఘువర్ధన్‌రెడ్డి సేవలను కొనసాగించాలని బీఆర్ఎస్ నాయకుడు లాలు అన్నారు.

విద్యార్థులకు పేట్లు పంపిణీ

బల్మూరు, ఆగస్టు 16 : మండలంలోని మైలారం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రచయిత తెలంగాణ రత్న అవార్డు గ్రహీత రవిప్రకాశ్ పేట్లను పంపిణీ చేశారు. గ్రామంలో ప్రతి సంవత్సరం ఏదో ఒక్క సేవా కార్యక్రమం చేయడంతో గ్రామస్తులు, స్నేహితులు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★ I, **MOHAMMAD AMZAD HUSSAIN**, S/o: **MOHAMMED HUSSAIN,** R/o: 5-4-85/F/20, Tayyab Nagar, Mahabub Nagar - 509001, Changed my name as **MOHAMMED AMJAD MIYA**
NT-MBNR

CHANGE OF NAME

★ I, **MOHAMMED NAJEEMOHINUDDIN,** S/o: **MOHAMMED GOUSE MOINODDIN,** Passport No: T 4821761, R/o: 4-2-16/6/E/1, Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed my name as **MOHAMMED NAJEEMOHINODDIN.**
NT-MBNR

PLOT FOR SALE

★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

FARM PLOTS SALE

★బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ఫ్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో, స్పాట్ రిజి॥ 7780483434.
NT-332573

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

★ I, **MOHAMMED AZHAN TEHAMI** S/o **MOHAMMED MUBEEN UDDIN**, R/o H.No: 1-4-38/B/3, Rajendranagar Town and Dist Mahabubnagar T.G., hereby declare that I have changed my name from **MOHAMMED AZHAN THAMI** (old name) to **MOHAMMED AZHAN TEHAMI** S/o **MOHAMMED MUBEEN UDDIN**(new name).
NT-MBNR

KIDNY STONES

★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

శివాజీలాంటి వ్యక్తి సర్వాయి పాపన్నగౌడ్

- మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్
- సమాజానికి సేవ చేయాలి : ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి
- తిమ్మాజిపేటలో పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

విగ్రహావిష్కరణ అనంతరం మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తిమ్మాజిపేట, ఆగస్టు 16 : ఛత్రపతి శివాజీలాంటి వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డితో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ పాపన్నగౌడ్ నాటి ప్రభుత్వ అరాచకాలను ఎదిరించి సోంతగా సైన్యాన్ని ఏర్పాటు చేసి పోరాటం చేశారన్నారు. 33 కోటలు నిర్మించి, రాజుల సొమ్మును పేదలకు పంచేవారన్నారు. బలహీన వర్గాల నుంచి వచ్చిన పాపన్నగౌడ్ చరిత్రను మరుగున పడేశారని, లండన్‌లో ఉన్న ఆయన విగ్రహం, ఇంగ్లిష్‌లో ఉన్న ఆయన చరిత్రను తెలుగులోని మార్చి ప్రజలకు అందించామన్నారు. ఆయన కేవలం గౌడలకు ప్రతినిధి కాదని, అందరివాడన్నారు. గౌడల అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, అధికారుల దాడుల నుంచి రక్షణ కల్పించిందని, లైసెన్స్ గడువును పదేండ్లకు పెంచిందని గుర్తు చేశారు. వైన్స్ షాపుల్లో 15శాతం గౌడ్‌లకు రిజర్వేషన్లు దేశంలో ఎక్కడాలేవని, కేవలం తెలంగాణలో అమలు చేశామని ఆయన వివరించారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి మాట్లాడుతూ మహోన్నతులు సమాజానికి చేసిన మంచి పనులే చరిత్రగా నిత్యం మననం చేసుకుంటున్నామని చెప్పారు. ప్రతిఒక్కరూ నేను అనే భావన విడనాడి తను ఉంటున్న ప్రాంతానికి, సమాజానికి సేవ చేయాలని సూచించారు. పాపన్నగౌడ్ నాటి సమాజంలో అన్యాయాలని ఎదిరించి పోరాటం చేశారని, బలహీన వర్గాలకు అండగా నిలబడ్డారన్నారు. నేడు అందరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గౌడుల అభ్యున్నతి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని వెల్లడించారు. కార్యక్రమంలో గౌడ సంఘం మండలాధ్యక్షుడు నాగరాజుగౌడ్, నాయకులు వేణుగోపాల్‌గౌడ్, మల్లయ్యగౌడ్, జోగు ప్రదీప్, శ్రీనివాస్‌గౌడ్, విగ్రహదాత సురేందర్‌గౌడ్, కవిత పాల్గొన్నారు.

జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా దేవ సహాయం

నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 : నాగర్‌కర్నూల్ జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్‌గా నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ సీఈవోగా విధులు నిర్వర్తిస్తున్న దేవ సహాయంను నియమిస్తూ కలెక్టర్ బాదావత్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా దేవసహాయం బాధ్యతలు స్వీకరించారు.

పేద విద్యార్థులకు చేయూత

నగదు బహుమతి అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

అచ్చంపేటరూరల్, ఆగస్టు 16 : మండలంలోని ఐనోల్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో గత ఏడాదిలో పదో తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. ఇదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయంలో అకాడమిక్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్)లో ప్రొఫెసర్ మహేందర్‌రెడ్డి పదో తరగతిలో మంచి ప్రతిభ కనబర్చిన అక్షితకు రూ.5వేలు, శ్రీస్నేహకు రూ.2500 నగదు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సదరం క్యాంపునకు దరఖాస్తులు చేసుకోవాలి

అమ్రాబాద్, ఆగస్టు 16 : మహబూబ్‌నగర్ జిల్లాలో దివ్యాంగులు రెన్యూవల్ సదరం ధ్రువపత్రాలను పొందుటకు శనివారం మధ్యాహ్నం 1గంట నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నర్సింహులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపు తేదీలు ఈనెల 20, 22, 27, 29వ తేదీల్లో శారీరక వికలత్వం రెన్యూవల్ కోసం, 21, 28వ తేదీల్లో వినికిడిలోపం, మానసిక దివ్యాంగులు, కంటిచూపులోపం ఉన్న వారికి ప్రభుత్వ జనరల్ దవాఖాన మహబూబ్‌నగర్‌లో జరిగే సదరం క్యాంపునకు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. అర్హులైన దివ్యాంగులు మీ సేవ రసీదుతోపాటు ఆధార్ జిరాక్స్, ఎక్స్‌రే, స్కానింగ్, ఎంఆర్ఐ కాఫీలతో సదరం క్యాంపునకు హాజరుకావాలని, రెన్యూవల్ కోసం వచ్చే వారు తప్పకుండా పాత సర్టిఫికెట్ జిరాక్స్‌తోపాటు పైన తెలిపిన రిపోర్టులు తీసుకురావాలని సూచించారు.

వర్షానికి కూలిన ఇల్లు

బల్మూరు, ఆగస్టు 16 : మండలంలోని అనంతవరం గ్రామానికి చెందిన ఎండీ జహంగీర్ పాత ఇల్లు శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి కూలిపోయింది. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు. ఇంటి పైకప్పు కూలిపోవడంతో కుటుంబసభ్యులు తిన్నే వస్తువులు పూర్తిగా బురుదమాయమయ్యాయి.

27న బోనాల పండుగ

నాగర్‌కర్నూల్‌టౌన్, ఆగస్టు 16 : జిల్లా కేంద్రంలోని ఈదమ్మగుడి వద్ద ఈనెల 27వ తేదీన బోనాల పండుగ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తిమ్మాజిపేట పాండు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఉత్సవాల్లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

దివ్యాంగులకు మాసపత్రిక తేవడం అభినందనీయం

- ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

మాసపత్రికను ఆవిష్కరిస్తున్న ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 : దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా మాసపత్రికను ముద్రించడం అభినందనీయమని ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘం ఆధ్వర్యంలో 'వికలాంగుల వాయిస్' మాసపత్రికను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దివ్యాంగులకు పోలీస్‌శాఖ తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అనేక దివ్యాంగుల సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని, ఇటీవల కాలంలో అత్యున్నత సివిల్ సర్వీస్ ఉద్యోగాల్లో నకిలీ సర్టిఫికెట్లు పెట్టి ఉద్యోగాలు సాధించడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కోట్ల గౌతం, ప్రధాన కార్యదర్శి బాలీశ్వర్, నాయకులు ఆనంద్, కుర్మయ్య, లింగంగౌడ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

18న విగ్రహాల ఆవిష్కరణ

సమావేశంలో మాట్లాడుతున్న అల్లాజీగౌడ్

వెల్దండ, ఆగస్టు 16 : గోల్కొండ కోటపై బడుగుబలహీన వర్గాల జెండా ఎగురవేసిన మహనీయుడు సర్దార్‌సర్వాయి పాపన్న గౌడ్ అని గౌడ సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షుడు అల్లాజీగౌడ్ అన్నారు. ఈనెల 18వ తేదీన వెల్దండ మండలం కంటోన్‌పల్లి, కుప్పగండ్ల గ్రామాల్లో సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంపై శుక్రవారం వెల్దండలో గౌడ సంఘం వెల్దండ మండలాధ్యక్షుడు వెంకటయ్య అధ్యక్షతన సన్నాహక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయున్ని విగ్రహాల అవిష్కరణ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఆచారి ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. బలహీన వర్గాల, కుల సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, నాయకులు గంగారవిగౌడ్, నాగరాజుగౌడ్, మధన్‌గౌడ్, మధుగౌడ్, ఎంఎస్‌గౌడ్, జంగయ్యగౌడ్, గుండాలుగౌడ్, మల్లేశ్‌గౌడ్ ఉన్నారు.

గ్రామాల్లో డైడే-ఫైడే

డైడే ఫైడే కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది

అమ్రాబాద్, ఆగస్టు 16 : జిల్లా వైద్యాశాఖ ఆదేశాల మేరకు అమ్రాబాద్, పదర మండలాల్లో వైద్యశాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో డైడే-ఫైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదర మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సుధాకర్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ మండలంలోని బీకే తిర్మలాపూర్‌లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అందులోభాగంగా గ్రామంలో డైడే-ఫైడే, ఇంటింటి జ్వర సర్వే కార్యక్రమాలను నిర్వహించి సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కాచి చల్లార్చి వడకట్టిన నీటిని తాగాలని, తినే పదార్థాలపై ఎల్లప్పుడూ మూతలు నిండుగా పెట్టుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం వైద్య శిబిరంలో 75 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలం వటవర్లపల్లిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అభిలాశ్ గ్రామంలో తిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో, కాల్వలో ఫినాయిల్ లిక్విడ్‌లను వేసి ఈగలు, దోమలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ఝాన్సీ, హెల్త్ అసిస్టెంట్స్ స్వామినాయక్, మురళిధర్‌రావు, మల్లయ్య, బిచ్చులు, మాధవాచారి, లోక్యనాయక్, హన్మంతు, ఏఎన్ఎం పద్మ, రాజేశ్వరీ, ఆశలు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలి

కొల్లాపూర్, ఆగస్టు 16 : మండలంలోని కుడికిళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రవికుమార్‌కు బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. పారిశుధ్యం పూర్తిగా లోపించందని, దీంతో విషజ్వరాలు వస్తున్నాయని పేర్కొన్నారు. అధికారులు నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, రాముడు, మహేశ్, అర్జున్ ఉన్నారు.

తిమ్మాజిపేటలో భారీ వర్షం

తిమ్మాజిపేట, ఆగస్టు 16 : మండలకేంద్రంతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం దాదాపు గంటపాటు కురవడంతో పలుప్రాంతాలు జలమయమయ్యాయి. రెండు వారాల తర్వాత వర్షం కురవడంతో మెట్ట పంటలకు ప్రయోజనం చేకూరనుంది.

నిర్మాణ పనులు పరిశీలన

అచ్చంపేటరూరల్, ఆగస్టు 16 : మండలంలోని సింగారం గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ అధికారులు పశువుల షెడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. రైతు బొడ్డుపల్లి కృష్ణయ్య వ్యవసాయ పొలంలో నిర్మించుకున్న షెడ్‌ను నిర్మించుటకు ముందుకొచ్చారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ రవినాయక్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు కొనసాగించాలి

- రోడ్డు సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

రోడ్డు కోసం రిలేదీక్షలు చేపట్టిన జమిస్తాపూర్, కార్వంగ గ్రామస్తులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 16 : తెలకపల్లి మండలం కార్వంగ నుంచి నందిపేట మీదుగా జమిస్తాపూర్ వరకు మంజూరై నిలిపివేసిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే కొనసాగించాలని రోడ్డు సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం కార్వంగ ప్రాథమిక పాఠశాల చౌరస్తాలో రోడ్డు సాధన కమిటీ కమిటీ కన్వీనర్ నందిపేట భాస్కర్, మాజీ వార్డు సభ్యురాలు మామిళ్లపల్లి లక్ష్మి రిలే నిరాహారదీక్షలకు పూనుకొన్నారు. ఈ దీక్షకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు శ్రీనివాసులు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపాసు లక్ష్మణ్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25ఏండ్ల నుంచి వరదల కారణంగా కార్వంగ నుంచి జమిస్తాపూర్ వరకు మూడు కిలో మీటర్ల దూరం ఉన్న లింక్‌రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో ఇరు గ్రామాల ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురై నిర్వహించిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందన్నారు. మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులు ఎన్నికల కారణంగా నిలిపివేశారని, ఎన్నికల అనంతరం కాంట్రాక్టర్ అరకొర పనులు చేసి నిలిపివేశారన్నారు. దీంతో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రోడ్డు పొడవునా వర్షపునీరు నిల్వ ఉండడంతో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, ఇసుక ట్రాక్టర్లు రవాణా జరగడంతో గుంతల మయంగా మారిందని, కాలినడకన వెళ్లేందుకు వీలులేకుండా తయారైందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ గ్రామాధ్యక్షుడు నాగరాజు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ పరశురాములు, బీఆర్ఎస్ నాయకులు బాలయ్య, వెంకట్, ఈశ్వర్, లక్ష్మమ్మ, ముత్యాలమ్మ, బాలీశ్వరయ్య, రైతులు, ఇరు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వరలక్ష్మీదేవీ కటాక్షించు

- భక్తిశ్రద్ధలతో సామూహిక వ్రతాలు

నాగర్‌కర్నూల్ : సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న మహిళలు

నాగర్‌కర్నూల్/కల్వకుర్తి/కల్వకుర్తిరూరల్/అచ్చంపేటటౌన్/బిజినేపల్లి/ఉప్పునుంతల/బల్మూరు, ఆగస్టు 16 : నాగర్‌కర్నూల్ పట్టణంలో సత్యసాయిబాబా ఆలయంలో శుక్రవారం మహిళలు, యువతులు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రెండో శ్రావణ శుక్రవారం భక్తులు, మహిళలు పెద్దఎత్తున వ్రతాలు నిర్వహించారు. సాయిబాబా ఆలయ ప్రధాన పూజారి వావిలాల రాజశేఖర్‌శర్మ వరలక్ష్మీ వ్రతాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో అన్నప్రసాదాలు అందజేశారు. కల్వకుర్తి పట్టణంలోని షిరిడీసాయి, సత్యసాయి ప్రశాంతి సన్నిధి సాయిమందిర్‌లో, మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. సాయిమందిర్‌లో మహిళలు ఆలయంలో వరలక్ష్మీ అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కల్వకుర్తి పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఆచరించారు. భక్తులకు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ ఆలయంలో వరలక్ష్మీ అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయాధ్యక్షుడు పోకల శ్రీధర్ తెలిపారు. శ్రీసరస్వతి శిశుమందిర్‌లో వరలక్ష్మి వ్రతాలు నిర్వహించి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలోని అలివేలు మంగ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ఉప్పునుంతల మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కటకిట లాడాయి. స్థానిక కేదారేశ్వరాలయంలో పురోహితుడు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలు జరిగాయి. తాడూరు మండలం సిర్సవాడలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. బల్మూరు మండలంలోని ఆయా గ్రామాల్లోని అన్ని ఆలయాల్లో వరలక్ష్మీ, సత్యనారాయణ వ్రతలను నిర్వహించారు. కార్యక్రమంలో సత్యసాయి మహిళ సభ్యులు సువర్ణ, సాయిగీత, శారదమ్మ, శ్రీసాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్టు కన్వీనర్ ఈశ్వరయ్య, సభ్యులు మన్యపురెడ్డి, రాఘవేందర్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ రమేశ్‌బాబు, డాక్టర్ బాల్‌నారాయణ, సుధాకరయ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్, భాస్కర్, పాండురంగం, ఆనంద్, ఉమారాణి, వైస్ ప్రిన్సిపాల్ క్రాంతికుమార్, ఆచార్య, లావణ్య, స్వప్న, ఉదయకుమారి, మాధవి, జ్యోతి, సరిత, ప్రణిత, గౌసియా, అర్చకులు నానయ్య, జయంత్, చక్రపాణి, భక్తులు పాల్గొన్నారు.

జిల్దార్‌తిప్పకు సాగునీరు అందించాలి

ముక్కిడిగుండంలో రాస్తారోకో చేస్తున్న సీపీఎం నాయకులు

కొల్లాపూర్, ఆగస్టు 16 : మండలంలోని జిల్దార్‌తిప్పకు సాగునీరు అందించాలని సీపీఎం నాయకులు శుక్రవారం మండలంలోని ముక్కిడిగుండంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణానది కూత వేటు దూరంలో ఉన్నా సాగునీరు లేక ముక్కిడిగుండం, మొలచింతలపల్లి,